01ATP12_01ATP12.qxd 12-06-2025 PM 11:02 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు : 04

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలికలపై అత్యాచారం, హత్యా సంఘటనలు బాధాకరం

-రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా ఉంటుంది - ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి - ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ వెల్లడి



రాయపాటి శైలజ

**అనంతపురం, జూన్ 12, (ప్రభాతవార్త బ్యూరో)**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలికపై అత్యాచారం, విద్యార్థిని హత్య బాధాకరం అని, బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ వెల్లడించారు.. గురువారం అనంతపురంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అనంతపురంలో ఒక బాలి కపెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చినందుకే హత్య చేశారని వెల్లడించారు. సమాజంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలి.. ఏదైనా తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనలో విచారణ కొనసాగుతోంది.. నిర్లక్ష్యంగా ఉన్నారని సీఐని సస్పెండ్ చేశాం అని వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లాలో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం దారుణం. ఈ సంఘటనలో 16 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు అని ఆయన చెప్పారు.మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉంది అన్నారు. ఎక్కడైనా మహిళలకు ఇబ్బంది అయితే ఎదురైతే 181 కాల్ చేయండి.. ప్రభుత్వం అన్ని విధాలుగా రక్షణ కల్పిస్తుంది అని రాయపాటి శైలజ వెల్లడించారు.. ఇదిలా ఉండగా అనంతపురం జిల్లా పర్యటనలో గురువారం ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ ప్రజా సంఘాలు, ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి నిరసన ఎదుర్కొన్నారు. అత్యాచారం, హత్యకు గురైన బాలికల కుటుంబాలను ఆదుకోవాలని, అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళా కమిషన్ చైర్మన్ ప్రయాణిస్తున్న కారును అడ్డుకొని నినాదాలు చేయగా పోలీసులు స్పందించి ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు..

























# దళిత బిడ్డకు అన్యాయం జరిగితే ఇంతవరకు సీఎం చంద్రబాబు స్పందించలేదు ఏంటి?

- అత్యాచారానికి గురైన బాలికను పరామర్శించడానికి కూడా వెళ్లకుండా అడ్డుకోవడం ఎంతవరకు సబబు?
- రాష్ట్ర గవర్నర్ గవర్నర్‌ను కలుస్తాం : మాజీ మంత్రి మేరుగ నాగార్జున, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



అనంతపురంలో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి మెరుగ నాగార్జున, జిల్లా నేతలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ శైలజనాథ్

**అనంతపురం, జూన్ 12, (ప్రభాతవార్త బ్యూరో)**

శ్రీ సత్య సాయి జిల్లాలో ఒక దళిత బిడ్డ పైన అత్యాచారం జరిగితే ఇంతవరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించకపోవడం దారుణం అని, అత్యాచారానికి గురైన బాలికను రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు తక్షణమే న్యాయం చేయాలని వైసీపీ నేత,మాజీ మంత్రి మెరుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నివాసంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక దళిత బాలిక అత్యాచారానికి గురైతే.. అక్కడ పరామర్శకు వెళ్లనివ్వకుండా అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. మేము ఏమైనా టెర్రరిస్టులమా అంటూ ఆయన నిలదీశారు. అనంతపురం నగరంలో గిరిజన బాలికను దారుణంగా హత్య చేశారని.. ఈ జిల్లాలో ఇటీవల ఇలాంటి ఆకృత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వెంటనే వీటన్నింటి మీద గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని నాగార్జున అన్నారు. దళిత బాలికపై అత్యాచారం చేసిన వారి మీద ఎస్సీ ఎస్టీ ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా.. ఆ చట్టం ప్రకారమే బాధితురాలు కుటుంబానికి పరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కుటుంబానికి భద్రత కూడా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామగిరి మండలానికి వెళ్లాలంటే ఏమైనా ప్రత్యేకంగా వీసాలు, పాస్ పోర్టులు ఉండాలా అని ప్రశ్నించారు. ఇవాళ శ్రీ సత్య జిల్లా రామగిరి మండలం పేరూరు పర్యటనకు వెళ్తుండగా వైసిపి నాయకులను అడ్డుకోవడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అమాయక దళిత బాలికపై దారుణంగా అత్యాచారం జరిగితే... దానిని ఖండిస్తూ పేరూరు పర్యటనకు వెళితే ఎందుకు అడ్డుకుంటున్నారన్నారు. పైగా తెలుగుదేశం పార్టీ అల్లరిమూకలు అలాగే అత్యాచారం చేసిన వ్యక్తుల బంధువులు, మండల కన్వీనర్ ఇలా అందరూ కర్రలు పట్టుకుని విధ్వంసం సృష్టించారన్నారు. వాహనాలను కూడా ధ్వంసం చేశారన్నారు. అసలు ఇదంతా ఏ రాజ్యాంగంలో రాశారని ప్రశ్నించారు. రామగిరి మండలంలో బయటకు వచ్చినవి కొన్నేనని.. వెలుగులోకి రానివి ఇంకా ఎన్నో దారుణాలు జరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను దారుణంగా హింసిస్తూ ఇక్కడ పాలన సాగుతోందన్నారు. ఏడు గుర్రాల పల్లిలో జరిగిన సంఘటన మీద వెంటనే డీజీపీని, గవర్నర్ ను కలుస్తామని ప్రకాష్ రెడ్డి అన్నారు... ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ దళిత బాలిక కుటుంబాన్ని పరామర్శించేందుకు రామగిరి మండలం ఏడుగురాళ్ల పల్లెకి వెళ్తుంటే తనను ఎన్ ఎస్ గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారన్నారు. అత్యాచారాన్ని గురైన దళిత బాలక కుటుంబానికి సంబంధించి తండ్రి లేరు, తల్లి మాట్లాడలేని పరిస్థితిలో ఉందన్నారు. ఆ బాలిక కుటుంబానికి ఎవరు ఆదుకుంటారు? రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

# కూటమి పాలనలో క్షీణించిన శాంతి భద్రతలు

- దళితులు, గిరిజనులపై అఘాయిత్యాలు జరుగుతున్నా స్పందించని హోం మంత్రి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత
- తన్మయి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎమ్మెల్సీ కుంభ రవిబాబు - తన్మయికి న్యాయం చేయాలని ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నగరంలో భారీర్యాలీ



డిఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



ఎస్టీ సంఘం నేతలతో కలిసి ర్యాలీగా వెళ్తున్న అనంత కుంభ రవిబాబు

**అనంతపురం సిటీ, జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతి భద్రతలు క్షీణించాయని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఇటీవల హత్యకు గురైన గిరిజన విద్యార్థి తన్మయి కుటుంబానికి న్యాయం చేయాలని హత్య కేసులో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఆధ్వర యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిలు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి ఆర్డిఓ మలోలాకు తన్మయి తండ్రి లక్ష్మీపతితో కలిసి వినతిపత్రం అందించారు. తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ పరంగా సాయం అందించాలని హత్య కేసును సమగ్రంగా విచారించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హోం మంత్రి అనిత ప్రతిపక్షాలను విమర్శించడానికే పరిమితం అవుతోంది తప్పా ప్రజల రక్షణకు, శాంతి భద్రతల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. పోలీసు యంత్రాంగం టిడిపి నేతలు చెప్పిందే వేదంగా పని చేస్తున్నారని శాంతిభద్రతలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. తన్మయి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. తన్మయి కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసిపి పోరాడుతుందని హెచ్చరించారు. అదే విధంగా రామగిరి మండలంలో దళిత బాలికపై సామూహిక హత్యాచార ఘటనపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని, ఆ ప్రాంత టిడిపి ప్రజా ప్రతినిధులు బాధిత బాలికతో మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు కలిసేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు. ఎమ్మెల్సీ కుంభ రవిబాబు మాట్లాడుతూ.. తన్మయి అదృశ్యం అయినప్పటి నుంచి హత్య ఘటన వెలుగు చూసే వరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 3వ తేది తన్మయి అదృశ్యమైతే 5వ తేది చనిపోయినట్లు ఫోరెన్సిక్ రిపోర్టులో ఉందని రెండు రోజులు ఎక్కడ ఉంది, ఏం జరిగిందన్న విషయాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశ్వారు. గిరిజన విద్యార్థి తన్మయిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనన్నారు. సకాలంలో పోలీసులు స్పందించక పోవడం వల్లే తన్మయి ప్రాణాలు కోల్పోయిందని, మృతదేహానికి రీ పోస్టు మార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులునాయక్, మాజీ ట్రైకార్ చైర్మన్ సురేంద్ర, జడ్పిటిసి పాలె జయరామ్‌నాయక్‌లతోపాటు గిరిజన సంఘం నేతలు గుజ్జల లక్ష్మణ్‌కుమార్, గోవిందునాయక్, గుజ్జల శివయ్య, అశ్వర్థనాయక్, సాకే మురళీ, సాకే రాజు, సాకే చిరంజీవి, సాకే శివశంకర్, నాగార్జున, మహిళా నేతలు సాకే చంద్రలేఖ, శోభబాయి, శోభరాణి, ఉషా, దేవి పాల్గొన్నారు.

# కూటమి సుపరిపాలనతోనే స్వర్ణాంధ్ర

-నాడు విధ్వంస పాలనతో రాష్ట్ర ఖజానా ఖాళీ, అప్పుల నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం బయటపడుతోంది
- త్రిమూర్తుల పాలనను ప్రజలు శభాష్ అంటున్నారు - కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సక్సెస్‌పై గోరంట్లలో ఘనంగా సంబరాలు



ప్రభుత్వ పథకాలపై వివరిస్తున్న మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్



కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 12 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గోరంట్లలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, నిమ్మల శ్రీధర్, ఉత్తమరెడ్డి, సుబ్బారెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, మేకల జయరాం, గిరిధర్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, బెల్లాలచెరువు చంద్ర, గుమ్మయ్యగారిపల్లి హరి, వృషభ దేవుడు, ఆగిసం నాగరాజు, పాలసముద్రం మనోహర, అజంతుల్లా, లక్ష్మీనరసప్పయాదవ్, తదితరులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుండి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో టిడిపి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో 3 వేలు వున్న ఫించన్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4 వేలకు పెంచి ప్రతి నెలా పొద్దున్నే వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందచేస్తోందన్నారు. మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తోందని, నిరుద్యోగులకు మెగా డిఎస్‌సి ద్వారా 16,346 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని పేర్కొన్నారు. గురువారం తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో 15 వేలు జమ చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో 7 వేలు ప్రభుత్వం జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని కోరారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాగా అమలు చేస్తోందన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి అన్ని విధాలుగా అండగా నిలిచిన ప్రధాని నరేంద్రమోడిని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రామచంద్ర, మహేంద్ర, బండ మహేష్, మల్లాపల్లి పెయ్యాల వెంకటరెడ్డి, వాల్మీకి సోమశేఖర్, నాగమణి, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, డీలర్ రమేష్, రోహిత్, మల్లేష్, జనసేన నాయకులు వెంకటేష్, జిల్లా కార్యదర్శి సురేష్, కన్నారెడ్డి, బొబ్బిలి రాము, శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ చౌదరి

# అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా టిడిపి నేతలు

- టిడిపి కార్యాలయంలో సంతాపం



సంతాపం తెలియజేస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం, జూన్ 12, (ప్రభాతవార్త బ్యూరో)**

గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో గురువారం జరిగిన విమాన ప్రమాదంపై అనంతపురం జిల్లా తెలుగుదేశం జిల్లా పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఈ ఘటన మాటలకందని విషాదం, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యక్తం చేశారు.

అనంతపురం టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపి రాష్ట్ర పార్టీ సభ్యులు ఆలం నరసానాయుడు, జిల్లా నేతలు జి. అదెన్న, తలారి ఆదినారాయణ, బట్టా బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మోద్దీన్, ఏపి గాండ్ల సాధికర సమితి అధ్యక్షురాలు గాండ్ల విశాలాక్షి, తెలుగుయువత రాష్ట్ర నాయకులు లింగ రెడ్డి, దండు శ్రీనివాసులు, ఏపి రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు తిరుపతినాయుడు, బుడెన్ సాబ్, ఏపి పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పి. కృష్ణకుమార్, ఏపి రాష్ట్ర కురుమ సాధికార సమితి సభ్యులు కురుబ నారాయణస్వామి, పార్టీ నాయకులు చక్కా నాగేంద్ర, డిష్ ప్రకాష్, శ్రీనివాసులు, హరిప్రసాద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగించాలి

- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త**

నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్‌లో వున్న ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్‌లో వున్న ఆక్రమణల మీద జిల్లా స్థాయి నిఘా కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు, ట్యాంక్ బెడ్స్‌లో వున్న ఆక్రమణలను గుర్తించాలన్నారు. అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు టీంగా వెళ్లి పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2007 మార్చి 21వ తేదీన ఇచ్చిన జిఒ 386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు, తదితర అంశాలకు సంబంధించి సమీక్ష చేశారు. ప్రతి నెలా ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఇరిగేషన్ ఎస్‌సి విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత వేణురెడ్డి హౌస్ అరెస్ట్

హిందూపురం జూన్ 12 ప్రభాతవార్త


వేణురెడ్డి నివాసంలో పోలీసులు

వైఎస్ఆర్సివి విరాందావ్రుం నియోజకవర్గ ముఖ్య నేత వేణురెడ్డిని గురువారం హిందూపురం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇటీవల రాప్తాడు నియోజకవర్గ రామగిరి మండలంలో ఒక దళిత బాలికపై అత్యాచారం ఘటన నేపథ్యంలో నేడు రాప్తాడు మండలం పేరూరులో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా వైసిపి నేత వేణు రెడ్డిని హిందూపురం ఒకటో పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వైఎస్ఆర్సిపి ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

## సబ్సిడీ వేరుశనగ పంపిణీ ప్రారంభం

హిందూపురం టౌన్ జూన్ 12 ప్రభాతవార్త


రైతులకు వేరుశనగ పంపిణీ చేస్తున్న బాలకృష్ణ పి.ఎ వీరయ్య, ఏ.వో సురేంద్రనాయక్ తదితరులు.

హిందూపురం మండలంలోని రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని గురువారం హిందూపురం రూరల్ పూలకుంట రైతు సేవా కేంద్రం నందు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పి.ఎ వీరయ్య, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రైతులందరూ రాయితీ విత్తన వేరుశనగరం తీసుకొని వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంట సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ ఉద్యోగులు రైతులు పాల్గొన్నారు.

## వైవిధ్యతను ప్రోత్సహించండి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రాయుడు

హిందూపురం టౌన్ జూన్ 12 ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్తి చెప్పి పంట సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కళ్యాణదుర్గం విజ్ఞాన కేంద్రం డాక్టర్ చంద్రాయుడు అన్నారు. గురువారం హిందూపురం మండలంలోని కిరికెర బసవనపల్లి రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రాయుడు మాట్లాడుతూ పంట సాగులో అనువైన విత్తనాల రకాలు, వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మండల పీచికారి అధిక దిగుబడిపై ఆధారపడే అంశాలను వివరించారు. వేరుశనగ, మొక్కజొన్న, రాఖీ పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు అనంతరం రైతుల వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు నివారణ చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, హేమంత్ రాజు, బాలాజీ నాయక్, శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాతకు సన్మానం

హిందూపురం టౌన్ జూన్ 12 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం లో వెలసిన శ్రీ బాలాజీ ఆలయ 15వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానానికి 40 వేల రూపాయలు విరాళం అందించిన ఆర్టీసీ కాలనీకి చెందిన ఆనంద్ ను ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అన్నదానానికి విరాళం అందజేయడం అభినందనీయమని దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏడాది పాలనలో రాయదుర్గం అభివృద్ధి

రాయదుర్గం జూన్ 12 ప్రభాతవార్త

రాయదుర్గంనియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోచేసిన అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను పొందుపరుస్తూ రూపొందించిన ప్రగతి నివేదిక పుస్తకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుని చేతుల మీదుగా విడుదల చేశారు రాయదుర్గంలోతొలి ఏడాది ప్రగతి నివేదిక ప్రతులను అసెంబ్లీ లోని స్పీకర్ ఛాంబర్ లో వైజాగ్ సౌత్ ఎమ్మెల్యే గణబాబు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తో కలిసి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విడుదల చేశారు.

## ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఇన్వర్టర్ కనెక్షన్ తొలగించారు

- ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి


ఆసుపత్రిలోని క్యాజువాలిటీ గదిలోని ఇన్వర్టర్ను పరిశీలిస్తున్న ఆసుపత్రి వైద్యాధికారి, సీఐ, ఎస్ఐ

ఉరవకొండ, జూన్ 12 ప్రభాతవార్త

ఉద్దేశపూర్వకంగానే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆసుపత్రి క్యాజువాలిటీ గదిలోని ఇన్వర్టర్ కనెక్షన్ను తొలగించారని గుర్తించడం జరిగిందని ఉరవకొండ 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు రోగులకు ఇబ్బందులు లేకుండా చూడటానికి ఆసుపత్రిలో జనరేటర్తోపాటు డబుల్, సింగల్ బ్యాటరీ ఇన్వర్టర్లు ఉన్నాయన్నారు. బుధవారం రాత్రి కరెంటు పోయిన సమయంలో వాచ్మెన్ జనరేటర్ ఆన్ చేయలేదన్నారు. పైగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు క్యాజువాలిటీ గదిలోని ఇన్వర్టర్ ఆఫ్ చేసి చార్జింగ్ ప్లగ్ను తొలగించి మరో సాకెట్లో పెట్టారన్నారు. దీంతోనే ఇన్వర్టర్ పనిచేయలేదన్నారు. ఐదారు రోజుల క్రితమే దాదాపు 96వేల రూపాయలు ఖర్చుపెట్టి నూతన ఇన్వర్టర్ ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నామని డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి వివరించారు. కాగా ఆసుపత్రి వైద్యాధికారి ద్వారా సమాచారం అందుకున్న సీఐ బి.మహనంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు గురువారం ఉదయం ఆసుపత్రిలోని క్యాజువాలిటీ గదిలోని ఇన్వర్టర్ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన జడ్పిటిసి

బ్రహ్మ సముద్రం జూన్12 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్య నభ్యసించుచున్న విద్యా ర్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా బ్రహ్మసముద్రం మండల జడ్పిటిసి ప్రభావతమ్మ టీడీపీ మండల నాయకులు పాలబండ్లసురేంద్ర,. గోంచి గారి శివారెడ్డి,ప్రధాన ఉపాధ్యాయు డు చంద్రమౌళి, మండల విద్యాశాఖ అధికారులు ఓబులపతి, కృష్ణ నాయక్, స్కూల్ కమిటీ ఛైర్మెన్ అల్లబకష్ హాజరై విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే విద్యార్థులకు ఖివిద్యార్థి మిత్ర కిట్ఖిలు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవడానికి కొన్ని సూచనలు చేశారు. లక్ష్యం పెట్టుకోండి,క్రమబద్ధంగా చదవండి,ప్రతి అంశంపై అవగాహన పెంచుకోండి,ప్రశ్నలు అడగండి,పరీక్షలకు సిద్ధంగా ఉండండి,సమయ నిర్వహణ, ఆరోగ్యకరమైన జీవనశైలి అంశాలు ఉండాలన్నారు. యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లో ఉంటాయన్నారు. ఒక్కో కిట్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోందనీ తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరై బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని, టీచర్లకు, తల్లిదండ్రులకి, ప్రభుత్వ స్కూల్స్ కి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాక్షించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు ఒకటవ తరగతి చేర్పించుటకు సర్టిఫికెట్ మంజూరు కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కాసింబి అంగన్వాడీ టీచర్లు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పిల్లల తల్లిదండ్రులకు ఫ్రీ స్కూల్ నుండి ఒకటవ తరగతి చేర్పించుటకు సర్టిఫికెట్లు అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో , గొల్ల రాము, ఎం అనిల్ కుమార్, ఎం లోకేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## భారీ జన సందోహం మధ్య తల్లికి వందనం ప్రారంభోత్సవం

### అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ సభ నిర్వహించిన కన్వీనర్

బ్రహ్మసముద్రం జూన్ 12 ప్రభాతవార్త


కార్యక్రమంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మండలం కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరా ములు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి సంవత్సరము పూర్తి కావడం ప్రభుత్వం విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలలో తల్లికి వందనం 15000 జమ చేయనున్న కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న మహిళా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాల సమర్పించి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మహిళలతో పాలాభిషేకం చేసిన అనంతరం కార్యక్రమంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్


కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు నాయకులు

పథకాలలో భాగంగా తల్లికి వందనం కార్యక్రమం కు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో ప్రజలకు అనేక విధాలుగా సేవలందించిన తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యేని సురేంద్రబాబు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు పాలన అందించారని అన్నారు ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పిటిసి మాట్లాడుతూ మండల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమీలినేని సురేంద్రబాబు తోనే సాధ్యమని బ్రహ్మసముద్రం మండలం భైరవనితిప్ప ప్రాజెక్టుకు మహార్దశ పట్టాలంటే సురేంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు గతంలో మాటలు చెప్పిన మంత్రులు ఎమ్మెల్యేలు ఏమి చేయలేకపోయారని భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కాలువ తవ్వి సాగునీరు అందించే కార్యక్రమం అమీలినేని సురేంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు మహిళా కార్యకర్తలు గ్రామస్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానం


సీనియర్ అసిస్టెంట్ను సన్మానిస్తున్న తహసిల్దార్

డి. హిరేహాళ్, జూన్ 12, ( ప్రభాతవార్త)

ప్రభుత్వ బదిలీల్లో భాగంగా రెవెన్యూ శాఖలో బదిలీపై వెళుతున్న సీనియర్ అసిస్టెంట్ ఓబులేష్ ను తహసిల్దార్ ముని వేలు సిబ్బంది సన్మానించారు. గురువారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దారు బసవకుమార్, ఇతర సిబ్బందితో కలిసి సీనియర్ అసిస్టెంట్ ను వారు సన్మానించి వీడ్కోలు పలికారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సేవలందిస్తూ అటు అన్నదాతలు, ఇటు ఉన్నతాధికారుల మన్ననలు పొంది అందరితో స్నేహభావంతో మెలుగుతూ విధులు నిర్వహించిన ఆయన పెద్దవడుగూరు రెవెన్యూ మండల కార్యాలయముకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో తాసిల్దార్ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న మీరు అక్కడ కూడా రైతులకు సేవలందిస్తూ అధికారులతో సఖ్యంగా మెలుగుతూ చేదోడు వాదోడుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. తాసిల్దార్ ఆధ్వర్యంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, సిబ్బంది ఆయనను సన్మానించి ఆయన అందించిన సేవలను వారు ఈ సందర్భంగా మననం చేసుకున్నారు.

## ఘనంగా కూటమి ప్రభుత్వ విజయోత్సవ వేడుకలు

అమరాపురం జూన్ 12 ప్రభాతవార్త


విజయోత్సవ వేడుకల దృశ్యం

మండల కేంద్రమైన అమరావురం నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ వేడుకలను టిడిపి మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహం నకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం దినోత్సవ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలను జరుపుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగామాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి ,శివ రుద్రప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, జడ్పిటిసి పి ఆర్ నరసింహ మూర్తి, రామిరెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మంజు తారక్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష,చంద్రశేఖర్ గుప్తా,టిడిపి యువ నాయకుడు కరిదాసరనహట్టి కాంతరాజు,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు శివకుమార్ యాదవ్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, అమరాపురం నాయకుడు నాగరాజు,దాదా పీర్, గురు సిద్ధప్ప మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మ్మదేపల్లి హనుమంతరాయ, డీలర్ తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు, జయప్ప, పులికుంటనాగరాజు, పులికుంట రాజు, లింగరాజు, మంజుయాదవ్, పేలుబండ రామన్న, చిక్కన్న, గుజ్జారప్ప, చెన్నప్ప, గురు సిద్ధప్ప, రవి తమ్మరాయప్ప, దేవరాజు, ప్రదీప్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## మురళి వీర మరణం...ఊపిరి ఉన్నంత వరకు దేశ ప్రజలు గుర్తుంచుకుంటారు

### -జవాన్ ఫ్యామిలీకి ఆదోని మాజీ ఎమ్మెల్యే లక్ష సాయం

గోరంట్ల, జూన్ 12 ప్రభాతవార్త


లక్ష సాయం అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే


జవాన్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే

దేశం గర్వించ దగ్గ బిడ్డకు జన్మనిచ్చారు, వీర జవాన్ మురళి మరణం యావత్ జాతికే గర్వకారణమని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రతాప్రెడ్డి అభిప్రాయ పడ్డారు. సింధూర్ ఆపరేషన్లో వీర మరణం పొందిన మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు గురువారం మండలంలోని కల్లి తండాకు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి విచ్చేసి మురళి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. తన వంతు బాధ్యతగా మురళినాయక్ తల్లిదండ్రులైన శ్రీరామ్నాయక్, జ్యోతిబాయి దంపతులకు సమాజ సేవకులు ఆ కుటుంబ శ్రేయోభిలాషులు వెంకటశివారెడ్డి, విజయలక్ష్మి దంపతులు సాయిప్రతాపరెడ్డి సమీప బంధువు గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్ యజమాని సురేందర్రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రతాప్రెడ్డి లక్ష రూపాయల సాయాన్ని అందచేసి తన దేశభక్తిని, తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం మురళినాయక్ సమాధిని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గుత్తిలో టిడిపి కార్యకర్తల సంబరాలు

గుత్తి, జూన్ 12 ప్రభాతవార్త


టిడిపి కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో గురువారం టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్అండ్బి అతిథి గృహంలో కేక్ కట్ చేశారు. టిడిపి ఆధ్వర్యంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని, అదేవిధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ ఎంకె చౌదరి, నాయకులు ఎస్ఎం బాష, అబ్దుల్, శ్రీనివాసయాదవ్, సుధాకర్, జావేద్, జయన్న, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం బ్రిడ్జి విస్తరణపై కాలయాపన తగదు



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

గుంతకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

కసాపురం బ్రిడ్జి విస్తరణపై కాలయాపన తగదని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లగా ప్రజా ప్రతినిధులు బ్రిడ్జిని విస్తరిస్తామని కాలయాపన చేస్తూ వస్తున్నారన్నారు. గుంతకల్లు నుండి కసాపురం గ్రామానికి వెళ్లే వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. బ్రిడ్జి వెడల్పు పది అడుగులు కూడా లేకపోవడంతో ప్రయాణికులకు ఆవస్తలు తప్పడం లేదన్నారు. ఇక్కడ నుండి అత్యవసర ప్రయాణం చేయాలంటే సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. ప్రధానంగా భారీ వాహనాలు ఇటువెళుతూ బ్రిడ్జిలో ఇరుక్కుని గంటలకు పైగా ప్రయాణికులు ఇబ్బందులు పడిన సందర్భాలు చాలా వున్నాయన్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, ప్రజాప్రతినిదులు చొరవ తీసుకొని బ్రిడ్జిని విస్తరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు సురేష్, నాయకులు మురళీకృష్ణ పాల్గొన్నారు.

## అన్నదాతకు విత్తన వేరుశనగ పంపిణీ


రైతులకు వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

డి. హిరేహాళ్, జూన్ 12, ( ప్రభాతవార్త )

అన్నదాతలకు ప్రభుత్వం సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం ఆర్.బి. కే. కేంద్రాల ద్వారా వ్యవసాయ క్షేత్ర సహాయకులు తిప్పేస్వామి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్, తెదేపా నాయకుడు రామాంజనేయులు, తెదేపా శ్రేణుల సమక్షంలో చేపట్టారు. గురువారం డి. హిరేహాళ్ మండల పరిధిలోని, దొడగట్ట, గొడిసెలపల్లి తదితర గ్రామాల పరిధిలో రైతులకు ప్రభుత్వ సబ్సిడీ విత్తన వేరుశనగ అందజేశారు. దొడగట్టలో 33 మంది రైతులకు 30 క్వింటాళ్ళ సబ్సిడీ విత్తన వేరుశెనగ పంపిణీ చేసినట్లు వ్యవసాయ క్షేత్ర సహాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కోలాహలంగా కూటమి సంబరాలు

హిందూపురం జూన్ 12 ప్రభాతవార్త


కేక్ కటింగ్ చేస్తున్న పార్టీ శ్రేణులు


కన్వీనర్ రాము ఆధ్వర్యంలో

రాష్ట్రంలో తెలుగుదేశం సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా హిందూపురంలో వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో భారీ కేకును కట్ చేశారు. ఇంటర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజ నప్ప, పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కో ఆర్డినేటర్, కౌన్సిలర్ రాఘవేంద్ర, నెట్టప్ప,భాస్కర్, అమర్నాథ్, జనసేన ఇంచార్జ్ ఆకుల ఉమేష్, నిమ్మకాయల రాము, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. హిందూపురం రూరల్ లో మండల కన్వీనర్ హెచ్ఎన్రాము నేతృత్వంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం బాణసంచా పేల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, మాజీ కన్వీనర్ చిన్నారెడ్డి, వివిధ పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనములో నాణ్యత పాటించండి కాలవ భరత్

రాయదుర్గం జూన్ 12 ప్రభాతవార్త

మధ్యాహ్నం భోజనం వంటకంలో ఏజెన్సీ వారు నాణ్యత పాటించాలని కాలువ భరత్ సూచించారు గురువారం రాయదుర్గం పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజనాన్ని స్థానిక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తనయుడు కాల్వ భరత్ ప్రారంభించారు పాఠశాల మొదటిరోజు కావడంతో టీడీపి నాయకులు పాల్గొని భోజనంను పరిశీలించారు ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యంతో తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులుకు కాలవ భరత్ చేతుల మీదుగా వడ్డించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కిరికెర కార్యదర్శిగా నారాయణ

హిందూపురం టౌన్ జూన్ 12 ప్రభాతవార్త


పంచాయతీ కార్యదర్శి నారాయణను సన్మానిస్తున్న సిబ్బంది.

హిందూపురం మండలం కిరికేరా మేజర్ పంచాయతీ కార్యదర్శిగా గురువారం నారాయణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి వేణు పదవి విరమణ చేయడంతో అప్పటినుండి కిరికెర పంచాయతీ కార్యదర్శులుగా ఇన్చార్జిలు కొనసాగుతున్నారు, ఈ క్రమంలో పరిగి మండలం మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న కార్యదర్శి నారాయణను ఉన్నత అధికారులు ఇక్కడికి బదిలీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పలువురు నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ కార్మికులు నిరసన

పుట్టపర్తి టౌన్ జూన్ 12 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. గురువారం కార్యాలయం ముందు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు సరైన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ విధానం రద్దు చేస్తే కార్మికులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉందని, కాంట్రాక్టర్లకు అప్పగిస్తే కార్మికుల బతుకులు బాసిన బతుకులు అవుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి జిల్లా మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం మరో పది రోజుల్లో స్పందించకుంటే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మె చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు రమణ, రమేష్, గణేష్, సద్దాం, గంగాధర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన ఉత్పత్తి క్షేత్రం ఏవోగా మహేష్

కనేకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

స్థానిక వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రం నందు వ్యవసాయ అధికారిగా మహేష్ బాధ్యతలు చేపట్టారు. కుందుర్పి మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా కనేకల్ ఫారంకు వ్యవసాయ అధికారిగా బదిలీపై మహేష్ వచ్చారు. వీరికి వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రం అధికారులు సాధారణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నూతన ఏవో మహేష్ మాట్లాడుతూ కనేకల్ మండలంలోని అతిపెద్ద ఫారం విత్తన ఉత్పత్తి మరింత అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు అలాగే విత్తన ఉత్పత్తి క్షేత్రంలో మేలైన వంగడాలను పరిచయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

03ATP12_03ATP12.qxd 12-06-2025 PM 10:42 Page 1



## విశాఖ ఉక్కులో తొలగించిన 2500 మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి.




నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటిసి నాయకులు

అనంతపురం జూన్ 12 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.యూనియన్ జాతీయ సమితి పిలుపులో భాగంగా జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాజారెడ్డి మాట్లాడుతూ ప్రాణత్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును అడ్డగోలుగా అమ్ముతుంటే చూస్తూ ఊరుకోమన్నారు,ఆంధ్రప్రదేశ్ ప్రజలు హక్కుగా భావించే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయాలని చూస్తోందన్నారు,కేంద్ర ప్రభుత్వం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందానా అంటోందని ఎద్దేవా చేశారు,వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతులను కార్మికులను మోసం చేస్తున్నారన్నారు,విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ బడ్జెట్ ను కేంద్రం నుండి తెచ్చామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిలో ప్రైవేటీకరణకు సహకరిస్తోందన్నారు,ప్రైవేటీకరణ జరగనీయమని చంద్రబాబు, పవన్ కళ్యాణ్,లోకేష్ చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి దానిలోను వాళ్ళ పాత్ర ఉందన్నారు,ప్రైవేటీకరణలో భాగంగా 2500 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారన్నారు,2500 కుటుంబాలను రోడ్డుపాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు,ఇప్పటికైనా ప్రైవేటీకరణ నిలుపుదల చేసి సొంత ఘనులు కేటాయించాలన్నారు,తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రామకృష్ణ,నాయకులు వేణుగోపాల్,అక్బర్,నారాయణ, శివకృష్ణ, కృష్ణానాయక్,దుర్గాప్రసాద్,ప్రశాంత్,రమేష్,నరసింహ పాల్గొన్నారు.

## ఏక్ పేడ్ మాకే నామ్



మొక్కను నాటి నీటిని పోస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపు మేరకు యస్వీ డిగ్రీ, పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ తన మాతృమూర్తి పేరిట కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అలాగే ప్రతి ఒక్కరూ ఈ స్ఫూర్తితో మొక్కలు నాటుతూ అమ్మను గౌరవించు కోవాలని డా.ఎన్.ఎ.వి. ప్రసాద్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్ జాతీయ సేవా పథకం అధికారులు జి.ఆనంద్ బాబు,టి.సుదర్శన్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- వేరుశెనగ పంపిణీ ప్రారంభించిన టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్**



వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పామిడి, జూన్ 12 ప్రభాతవార్త

రైతన్నల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. మండల పరిదిలోని దేవరపల్లిలో మండలస్థాయి సబ్సీడి వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని గురువారం టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న ఎన్డీఏ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి పాటుపడుతోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుశెనగ పంట సాగులో రైతులు ఆశించిన దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో వేరుశెనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకన్న రైతులకు వరుస క్రమంలో విత్తన పంపిణీ చేపడుతున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, ముసలిరెడ్డి, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, ఉత్తర కాలువ సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, దేవదాస్, సుంకిరెడ్డి, లక్ష్మినారాయణ, నాగేష్, కాయల మహేష్, రైతు సేవా కేంద్రం విఎస్‌ఏ నారాయణస్వామి, ఎంపిఈఓ రామాంజనేయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రక్త దానం చేయడానికి ముందుకు రావాలి



రక్తదాన దాతలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం జూన్ 12 ప్రభాతవార్త

ప్రగతి పథం యూత్ అసోసియేషన్,ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, రూడ్ సెట్ సంస్థ యొక్క సంయుక్త ఆధ్వర్యంలో 11 సాల్ సేవా సుశాషన్, వికసిత భారత్ అమృత్ కాల్ ను పురస్కరించుకుని రూడ్ సెట్ సంస్థ లో రక్త దాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, నాబార్డు డి సి ఎం కే. అనురాధా, రూడ్ సెట్ డైరెక్టర్ విజయ లక్ష్మీ, ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి 3 నెలలకు ఒక సారి ప్రతి ఒక్కరు రక్త దానం చేయడానికి ముందుకు రావాలి అని పేర్కొన్నారు. మీరు దానం చేసే ఒక యూనిట్ రక్తం 3 ప్రాణాలను కాపాడుతుంది. అని పేర్కొన్నారు. అలాగే విరివిగా రక్త దానం చేయడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి, ట్రైనర్స్ ఉషా రాణి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, ప్రవీణ్ నాయక్,కేంద్రీయ విద్యాలయ విద్యార్థినీ సుంకర నవనీ , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల స్వార్థానికి బాషోపాధ్యాయులు బలి

- న్యాయం చేయాలని బదిలీ కౌన్సిలింగ్ వద్ద ధర్నా



ఆర్జెడితో మాట్లాడుతున్న బాధిత ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

డిఇఒ పూల్ ఉన్న భాషా పండితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారము ఎస్జిటి టీచర్ల కౌన్సిలింగ్‌లో బాధితులు నిరసన తెలిపారు. అనంతరం అక్కడే బయట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ..2019 నవంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాషోపాధ్యాయులు (తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం తమిళ, కన్నడ, ఒరియా) ఉన్నతీకరణ జరిగిందన్నారు. అందులో ఆనాటి ప్రభుత్వం 2017లో ఇచ్చిన జిఒ ఎంఎస్ నెంబర్ 91 ను పక్కన పెట్టి ఉపాధ్యాయ సంఘ నాయకులు బలవంతం మూలాన గత ప్రభుత్వం 2019 నవంబర్‌లో జిఓఎంఎస్ నెంబర్ 77ను ప్రవేశపెట్టి ఇందులో ఎస్‌జిటి ఉపాధ్యాయులకి చోటు కల్పించి, అర్హులైన భాష పండితులను పక్కకు నెట్టి, కనీసం వారికి ఉన్న ఎల్‌పి కేడర్ కూడా లేకుండా చేశారని, అటు ఎల్‌పి వ్యవస్థ లేదు, ఇటు ఉన్నతీకరణ జరగలేదన్నారు. ఈ విషయంపై పండితులు హైకోర్టులో కేసు వెయ్యడంతో అది 2024 డిసెంబర్ 20న జస్టిస్ మన్మథరావు ధర్మాసనం తుది తీర్పు పండితులకి అనుకూలంగా, వారికి 2019 నుండి అన్ని రకాల రావాల్సిన సౌకర్యాలు కల్పించి ప్రమోషన్ 3 నెలల గడువులో ఇవ్వాలని ఆదేశించారన్నారు. అయితే ఈ విషయాన్ని పలుమార్లు విద్యా శాఖ ఉన్నతాధికారులను కోరగా ఖాళీలు లేవని, సెలవుల్లో చేస్తామనే అలసత్వం కారణంగా దానిని నమ్మి మిన్నుండిపోయారన్నారు. ఆ గడువు కాస్త ముగిసి చివరి నిమిషం లో వేసవి కాల సెలవు రోజు వస్తుందనే చివరి రోజు హైకోర్టులో మళ్ళీ ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘాలు అదే స్టేటస్ కో తెచ్చి మళ్ళీ సమస్యను మరింత జటిలం చేసి భాషోపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్తే వీరికి తెలుగు భాష దినోత్సం రోజున ముఖ్యమంత్రి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన సంగతి కూడా ఇంత వరకు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ఆర్జెడి శామ్యూల్ స్పందించి మాట్లాడుతూ..ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, కౌన్సిలింగ్ మూసిన తర్వాత విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పెరవలిలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

శింగనమల, జూన్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి, నాగలగుడ్డం తాండా గ్రామాల్లో కృషి విజ్ఞాన్ కేంద్రం రెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేకులకుంట వ్యవసాయ శాస్త్ర వేత్త డాక్టర్ నారాయణస్వామి, పెరవలి గ్రామ సర్పంచు రాజు, నాగలగుడ్డం తాండా సర్పంచు, ఎస్ఎంఎస్ సుధ, మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటల సాగులో అనువైన విత్తనాలు, వాతావరణ పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలోవారితోపాటు డాక్టర్ మౌన ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వేశ్వరి, వ్యవసాయ సిబ్బంది విజయభార్గవి, అనుష, పవన్‌కుమార్, విజయ్, ఫయాజ్, ఉమాదేవి, సంధ్యారాణి, అమరేష్, చంద్రకళ, అఖిల, వీరనారమ్మ, నవీన్, రైతులు పాల్గొన్నారు.

## తాండాలో డిహెచ్ఎఆర్‌టిఐ అభ అభియాన్

శింగనమల, జూన్ 12 ప్రభాతవార్త



పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో గురువారం జిల్లా ఎస్‌టి కార్పోరేషన్ ఈడి రామాంజినేయులు ఆధ్వర్యంలో డిహెచ్ఎ ఆర్‌టిఐ అభ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పథకం కిందకు ఎంపికైన ఈ గ్రామంలో అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ కౌలుట్లయ్య, తహశీల్దారు బ్రహ్మయ్య, సిడిపిఓ చల్లాలలిత, ఎస్ఐ విజయ్‌కుమార్, ఎంపిడిఓ భాస్కర్, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్, మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే

- విద్యార్థులతో సమగ్ర శిక్ష ఏపీసి శైలజ

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే ప్రతి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీమతి శైలజ పేర్కొన్నారు. నగరంలోని రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్లో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి శైలజ ప్రారంభించారు. విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసి వాటి నాణ్యత గురించి విద్యార్థులను అడిగారు. ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద వేలాది రూపాయలు ఖర్చు చేసి నాణ్యమైన కిట్లను అందిస్తోందన్నారు. అంతేకాకుండా పాఠశాలల్లో పోషకాలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఆర్థిక వెన్నుదన్ను కోసం తల్లికి వందనం లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి పాటుపడుతోందని చెప్పారు. అయితే విద్యార్థులు ఈ అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు వెంకటస్వామి, సరితా రాణి, ప్రధానోపాధ్యాయులు రేణుక, ఏపీవో నారాయణస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెక్నికల్ టీచర్స్‌సర్టిఫికేట్ (లోయర్ గ్రేడ్)కి దరఖాస్తులు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

టిటిసి థియరీ టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ (లోయర్ గ్రేడ్) థియరీ పరీక్ష అనంతపురం జిల్లాలో 2025 ఆగస్టు నెలలో నిర్వహించబడుతుందని డిఇఒ ఎం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులందరూ టిటిసి 42 రోజుల శిక్షణా కోర్సును అభ్యసిస్తున్న, మునుపటి సంవత్సరములలో టిటిసి థియరీ రాసిన పరీక్షల్లో ఫెయిల్ అయిన అభ్యర్థులు తమ వివరాలను పరీక్ష రుసుముతోపాటు సంబంధిత కోర్సు ఇన్‌చార్జ్‌కి అందించాలని, కోర్సు ఇన్‌చార్జ్ వెబ్‌సైట్ ద్వారా అప్‌లోడ్ చేస్తారని తెలిపారు.

## 14వ బెటాలియన్‌లో యెగా దినోత్సవాలు



యోగా లో పాల్గొన్న కమాండెంట్,జిల్లా అధికారులు

బుక్కరాయసముద్రం జూన్ 12 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఉన్న 14వ బెటాలియన్ లో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్,డిఎంహెచ్చ్ఒ డాక్టర్ ఇబి దేవి,అడిషనల్‌కమాండెంట్ కేశవరెడ్డి,యోగా శిక్షక్ పతాంజలి డిస్టక్ ౠపపోటర్ డాక్టర్ ఇ.జి రవిప్రసాద్,డీఎస్పీలు ప్రసాద్‌రెడ్డి,వెంకటశివారెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్‌బాషా,ఎఆర్ డిఎస్పీ నీలకంఠరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు పెద్దయ్య,పోలీసు ఆఫీసర్స్,సిబ్బంది,మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటి సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



ముఖ్యమంత్రి, డి ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న కిరణ్

బుక్కరాయసముద్రం జూన్ 12 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామి ప్రకారం కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఒకొక్కరికి రూ,15000 చొప్పున తల్లికి వందనం పథకం అమలుచేయనున్నట్లు తెలుగు యువత అధ్యక్షులు కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగ గురువారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని అనంత సాగర్ కాలనిలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవణ్ కళ్యాన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగ కిరణ్ కుమార్ మాట్లడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులు లబ్దిపొందనున్నారు.1వ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్లో చేరే విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేయనున్నారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్‌తో పాటు కిరణ్‌యూత్ పాల్గొన్నారు.

## సూపర్వైజర్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం

నార్పల జూన్ 12, ప్రభాతవార్త



సామూహిక అక్షరాస్యత నేర్పిస్తున్న దృశ్యం

నార్పల మండల కేంద్రంలోని సుల్తాన్పేట అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ సునాలిని ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ.. పిల్లలకు మెదడు ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు 85 అభివృద్ధి చెందుతుందని కనుక అంగన్వాడీలో ఆటపాటల ద్వారా పిల్లలకు విద్యను నేర్పిస్తారు కనుక అందరూ తమ పిల్లలను మూడు సంవత్సరాలు నిండిన వెంటనే అంగన్వాడీలో చేర్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన సూచించారు కార్యక్రమంలో పిల్లలు అక్షరాభ్యాసం చేసి పలక బలపము బహుకరించారు పిల్లలను దీవించారు కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అందరు సూపర్వైజర్లు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అంగన్వాడీ కార్యకర్తలు మూడు సంవత్సరాల లోపు పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు. ఫోటోరైటప్

## పూర్వ ప్రాథమిక విద్యను అందించటమే అంగన్‌వాడి అక్షరాబ్యాసం

- ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మినారాయణమ్మ, రామలక్ష్మమ్మ



చిన్నారుల చేత అక్షరాలను దిద్దుస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు

పామిడి, జూన్ 12 ప్రభాతవార్త

పిల్లలకు ప్రాథమిక పూర్వ విద్యను అందించటమే అంగన్‌వాడి అక్షరాబ్యాసం అని ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మినారాయణమ్మ, రామలక్ష్మమ్మ పేర్కొన్నారు. అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమంలో బాగంగా గురువారం పట్టణంలోని 4, 8, 10, దిబ్బసానిపల్లి, రామరాజుపల్లి అంగన్‌వాడి కేంద్రాల్లో అంగన్‌వాడి సరస్వతీ పూజను చేపట్టి అక్షరాబ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను అక్షర జ్ఞానానికి పరిచయం చేసి వారిలో అభ్యసన పట్ల ఆసక్తిని పెంపొందించటం, అక్షరాలు, సంఖ్యలను నేర్పించటం, బాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయటం, ఆలోచనా సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంచటం పాఠశాలలకు సిద్ధం చేయటం సామాజిక భావోద్వేగ నైపుణ్యాలను అందించటం జరుగుతుందన్నారు. కేంద్రాల్లో ఆహారాన్ని మందులను అందించి వైద్యపరీక్షలు, టీకా వంటి కార్యక్రమాలను నిర్వహించటం తల్లిదండ్రులకు పౌష్టికాహారం ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహణ కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు జయంతి, భారతి, షేకున్‌బీ, యశోద, జే.ఎల్.నారాయనమ్మ, త్రివేణి, జ్యోతి, రజియా, సునీత, చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి



వేరుశనగ విత్తనకాయలను పంపిణీచేస్తున్న ఎంపీపీ సునీత,శ్రీరామిరెడ్డి

బుక్కరాయసముద్రం జూన్ 12 ప్రభాతవార్త

సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దాసరి సునీత,మండల ఇన్‌చార్జి పసుపుల శ్రీరామిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాల మేరకు గురువారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని శిద్ధరాంపురం గ్రామంలో వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీచేశారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ మండలానికి 1300 క్వింటాల వేరుశనగ విత్తనకాయలు కేటాయించడం జరిగింది. ఇందులో 1000 క్వింటాలు కె.6 రకం,200 క్వింటాలు టిసిజిఎం -1694 రకం,100 క్వింటాలు కె-1812రకం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి, స్థానిక సర్పంచు నారాయణస్వామి,కొత్తపల్లి సర్పంచు కల్పన, దండువారిపల్లి ఆదినారాయణ,బుల్లే నారాయణస్వామి, ఉద్యాన సహాయకులు మునికుమార్,తిరుమలేష్,కొండారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూడాలి

- పంచాయతీ కార్మికులకు తెలిపిన అధికారులు.



పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీలో ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి, ప్రతి రోజు ఇంటి ఇంటికి పోయి తడి పొడి చెత్త సేకరించి గ్రామంలోని వీధుల్లో ఎక్కడా చెత్త నిలువ ఉంచకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ పంచాయతీలోని కార్మికులకు ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా తెలియజేశారు. గురువారం రుద్రంపేట పంచాయతీలోని సచివాలయం 1లో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు పంచాయతీ కార్యదర్శి హిదయాతుల్లా తో కలిసి పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మండలంలో రుద్రంపేట గ్రామపంచాయతీ జనాభాపరంగా పెద్ద పంచాయతీ కావున గ్రామంలో ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత పంచాయతీ కార్మికులుగా మీపై ఉందని కావున గ్రామంలో ప్రతిరోజు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడంతో పాటు ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి గ్రామాన్ని పరిశుభ గ్రామంగా ఉంచాలని, అదేవిధంగా గ్రామంలో ఎక్కడ తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య చూడాలనివారు పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం విద్యార్థుల అర్హత అనర్హత లిస్టును సచివాలయంలో ఏర్పాటు



తల్లికి వందనం విద్యార్థుల అర్హులు లిస్టును పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలో ఒకటో తరగతి నుంచి 12 వరకు విద్యను అభ్యసించే విద్యార్థుల తల్లికి వందనం అర్హులు అనర్హులు లిస్టును ఆయా గ్రామ సచివాలయాల్లో ఉంచడం జరిగిందని అనంతపురం రూరల్ మండల అభివృద్ధి అధికారి దివాకర్, విస్తరణ అధికారి వెంకట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా తెలిపారు. గురువారం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని సచివాలయం 1 లో తల్లికి వందనం విద్యార్థుల అర్హులు అనర్హుల లిస్టును ఏర్పాటు చేయడంతో ఆ లిస్టును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వదనం లబ్ధిదారుల అర్హుల జాబితా మరియు అనర్హుల జాబితా ను నోటీసు బోర్డ్స్ లో పెట్టడం జరిగిందని, కావున విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల పేర్లను చూసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా మిత్ర కిట్‌లు పంపిణీ



విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూన్12 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించే విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లును మండల కన్వీనర్ సూర్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్, యాదవ సాధికార సమితి అధ్యక్షుడు బిల్లా నాగరాజు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, స్కూల్ కమిటీ చైర్మెన్ రామంజి, వైస్ చైర్మన్ ఓబులేసు, టిడిపి నాయకులు హాజరై గురువారం విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే విద్యార్థులకు ఖివిద్యార్థి మిత్ర కిట్‌ఖిలు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవడానికి కొన్ని సూచనలు చేశారు. యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లో ఉంటాయన్నారు. ఒక్కో కిట్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోందనీ తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరై బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని, టీచర్లకు, తల్లిదండ్రులకి, ప్రభుత్వ స్కూల్స్ కి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, భాను కోట నాగరాజు బద్దెల మంజునాథ్, బుల్లెట్ రఫీ, స్కూల్ కమిటీ చైర్మన్ రామంజి, వైస్ చైర్మన్ ఓబులేసు, కురువ వెంకట రాముడు కుమ్మరి కిష్ట పుత్తారాజ ఖాసీం బాబు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఏడావులపర్తిలో పశువులషెడ్ ప్రారంభోత్సవం




పశువుల షెడ్లను ప్రారంబిస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం జూన్ 12 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ఏడావుపర్తి గ్రామంలో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాల మేరకు ఉపాది హామి పథకం కింద లబ్దిదారులు సుదర్శన్‌రెడ్డి నిర్మించుకున్న పశువుల షెడ్ ను ఎంపీపీ దాసరి సునీత ప్రారంభించారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్టంలో పాడి పరిశ్రమని అభివృద్దిచేయాలని ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం సహకారంతో పశువులు,గొర్రెలు షెడ్లను ప్రారంబించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఏపివో సుజాత,ఈసీ శివరామకృష్ణ,దండువారిపల్లి ఆదినారాయణ,బుల్లే నారాయణస్వామి,టెక్నికల్ అసిస్టెంట్ అలివేలమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామస్తులు తదితిరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 12-06-2025 PM 10:54 Page 1



# మాజీ మంత్రిముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, జూన్ 12, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలతో కలసి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ల లాగా అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీలుగా బ్రతకడమే నేరమా...

## - ఏం చేసినా అడిగే వాళ్ళు లేరని ఇంత దుర్మార్గమా...

## - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్..


ఎన్.ఎస్ గేటు వైసిపి నేతలను పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గ రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఒక అమానుష ఘటన బాధితులను పరామర్శించి వారికి సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో గురువారం రామగిరికి బయలుదేరిన మాజీ మంత్రి, శింగనమల వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్‌ని అనుమతి లేదంటూ నాగసముద్రం గేటు దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో ఎస్సీలుగా పుట్టడమే తప్పు..ఎస్సీలుగా బ్రతకడమే నేరము.. అన్నట్టుగా ఈ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఎక్కడికి ఈ సమాజం వెళ్తోంది అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం నిద్రపోతోందా అన్న సందేహం కలుగుతోందన్నారు.

సంఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్న ప్రభుత్వంలోని పెద్దలు ఏ ఒక్కరూ కూడా స్పందించకపోవడం, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆ కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వంలో ఉన్న ఏ ఒక్క నాయకులు హామీ ఇవ్వలేకపోవడం ఇంతకంటే ఘోరం మరొకటి లేదని తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామంలోని ప్రజలు కూడా అన్యాయాన్ని ప్రశ్నించలేక ప్రాణభయంతో మౌనంగా ఉండే భయంకరమైన పరిస్థితులను తీసుకొచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఇలా ఎంతకాలం ప్రజలు ప్రాణభయంతోను, మహిళలకు పిల్లలకు రక్షణ లేకుండా జీవించాలని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్, బండ్లపల్లి ప్రతాపరెడ్డి, దీపు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ అభివృద్ధికి కృషి చేయండి

## మెప్మా పిడి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


మెప్మా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, జూన్ 12, ప్రభాతవార్త**

మహిళా సంక్షేమాభివృద్ధికి పాటుపడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మేప్మా అధికారులకు సూచించారు. పుట్టపర్తి లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎదురుగా పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని పీడీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని వీటిని ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత మహిళా సంఘాలపై ఉందన్నారు. మహిళా సాధికారతకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పుట్టపర్తి లోని ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. ఐసిడిఎస్ కార్యాలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డికి పిడి శ్రీదేవి పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కరువైందని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా గర్భిణీ మహిళకు, బాల బాలికలకు అందజేయాలని ఎమ్మెల్యే ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అంగన్వాడి కేంద్రాలు అవసరమో తనకు వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు.

# విధ్వంసం నుండి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం

-గన్నవరంలో జరిగిన సుపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
-ఏడాది కాలంలోనే రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు, 7 లక్షల ఉద్యోగులు తీసుకొచ్చారు
-మా లాంటి కొత్త వారిని సిఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు - ఎమ్మెల్యే దగ్గుపాటి


కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త**

గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుండి కోలుకుని ఈ ఏడాది కాలంలో అభివృద్ధి వైపుకు అడుగులు పడ్డాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన సందర్భంగా గన్నవరంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సుపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసినప్పటికీ ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు పెంచి ఆ వ్యవస్థను మరింత బలోపేతం చేశారన్నారు. ఇవాళ తల్లికి వందనం కింద 8,745 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వుంటుందన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వెళ్తున్నారన్నారు. ఏడాది కాలంలోనే 7 లక్షల కోట్ల పెట్టుబడులు, 7 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చారన్నారు. ఇదంతా మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఖచ్చితంగా 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదని కానీ ఈ ఏడాది కాలంలో ఎంతో పురోగతి కనిపించిందన్నారు. 2027లో పోలవరం పూర్తిచేసి నీరు అందిస్తానన్నారు. హంద్రీనీవా కాలువను 4500 కోట్లతో వెడల్పు చేసి హిందూపురం, కుప్పం వంటి ప్రాంతాలకు కూడా తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఐదేళ్ల వినాశనం నుండి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని ఇంకా నాలుగేళ్ల సమయం వుందని మరింత అభివృద్ధి చూస్తారన్నారు. మాలాంటి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రోత్సహిస్తున్నారని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఆర్డీటీ పరిరక్షణ కోసం కొనసాగుతున్న పాదయాత్ర

## - ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేసేంతవరకు పోరాడుతాం

## - మీడియా సమావేశంలో వైసీపీ నేతలు


పాదయాత్ర చేపడుతున్న తలారి రంగయ్య తదితరులు


మీడియాతో మాట్లాడుతున్న వైసిపి నేతలు

**కంబదూరు, జూన్ 12, ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త,మాజీ ఎంపీ తలారి రంగయ్య సేవ్ ఆర్టీటీ పేరుతో చేపడుతున్న పాదయాత్ర 9 వ రోజు కంబదూరు మండలం అండేపల్లి గ్రామం నుంచి గురువారం ఉత్సా హంగా ప్రారంభమైంది. పాదయాత్రమంద, కుర్లపల్లి, మేళ్లకుంట, రాళ్లపల్లి, రాళ్ల అనంతపురం వరకు కొనసాగింది. ప్రతి పల్లెలో పాద యాత్రకు ప్రజలంతా బ్రహ్మ రథం పడుతున్నారు. రాళ్ల అనంతపురంలో ఎంపీపీ లక్ష్మీదేమ్మ ఆధ్వర్యంలో పాదయాత్రకు ఘన స్వాగత లభించింది. ఈ పాదయాత్రలో వైసీపీ నేత మాజీమంత్రి, మాల గుండ్ల శంకర్ నారాయణ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఉమామహేశ్వర నాయుడు, తిప్పే స్వామి ఇతర ప్రముఖ నాయకులు తలారి రంగయ్యతో కలిసి. అడుగులో అడుగు వేసుకుంటూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేదలకు సేవలందిస్తున్న ఆర్డిటీ స్వచ్ఛంద సంస్థ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని విడాలన్నారు. ఆర్డిటీ వలన పేదలకు మంచి జరగడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఆర్డీటికి జరుగుతున్న అన్యాయం పై తలారి రంగయ్య పాదయాత్ర చేయడం ఎంతో గర్వకారణం అన్నాను . ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయడానికి ప్రభుత్వానికి ముహూర్తం ఏమైనా కావాలఅని ఎద్దేవచేశారు. కరువుజిల్లాలో నిరంతరా యంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన ఆర్డీటికి ఇబ్బందులు కలిగిస్తే ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. తక్షణమే ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు సున్నితమైన విషయాల్లో సంయమనం పాటించాలి -జిల్లా ఎస్పీ వి.రత్న


జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి, జూన్ 12, ప్రభాతవార్త**

రామగిరి మండలంలో బాధితుల పరామర్శ పేరుతో పోలీసుల అనుమతులు లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేపట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేసేందుకు చట్టం ఉందని, మైనర్ బాలిక సంఘటన విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆందోళనలు చేయడం ద్వారా బాధితుల వివరాలు బహిర్గతమై వారు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. బాధితుల హక్కులకు ఎటువంటి భంగం కలిగించకుండా వ్యవహరించాలన్నారు. ఈ విషయాన్ని సున్నితమైన విషయంగా పరిగణించి ఆందోళనలు, నిరసనలు చేయకూడదని ఎస్పీ సూచించారు. అలా ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై పోలీస్ శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలోనే ప్రజా పాలనకు ఏడాది పూర్తి

## - విజయోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే కందికుంట


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట, మున్సిపల్ చైర్‌పర్సన్

**కదిరి, జూన్ 12 ప్రభాతవార్త**

వైసిపి అరాచక పాలనకు ప్రజలు స్వస్తి చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రజా పాలనకు పట్టం కట్టి ఏడాది పూర్తి అవుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో భారీ కేక్‌ను కట్ చేసి విజయోత్సవ సంబరాలను



ముఖ్యమంత్రి, నారాలోకేష్, ఎమ్మెల్యేచిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న విద్యార్థులు

చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం అభివృద్ధికి అడుగు వేసిందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి పిల్లల చదువుకు తల్లికి వందనం అమలు చేస్తామని ఇచ్చిన మాటప్రకారం విద్యార్థుల తల్లుల ఖాతాలలో నేడు జమా కానున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమా కానున్నాయన్నారు. 1వ తరగతి అడ్మిషన్ పొందిన పిల్లల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ మొదటి సంవత్సరం చేరే విద్యార్థుల వరకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఇదే సందర్భంలోనే అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే గత వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.3వేలు ఉన్న పెన్షన్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 4వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలకు సంవత్సరానికి 3 సిలెండర్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులకు కూడా శ్రీకారం చుట్టామన్నారు. ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందిస్తున్న నరేంద్రమోదీని ప్రజలు ఎల్లప్పుడు గుర్తు పెట్టుకోవాలని ఆయన కోరారు. సమావేశం కంటే ముందు తల్లికి వందనం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభోత్సవం సందర్భంగాస్థానిక బాలికల పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఫ్లెక్సీకు విద్యార్థులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు ఆల్ఫా ముస్తఫా, ఫయాజ్, మహబూబ్‌బాషా, రంగారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపి కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది..

## - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జూన్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే ఒక్క సంవత్సరంలోనే ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తూ ఏపి కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో ముఖ్యంగా పేదలకు, రైతులకు, మహిళలకు, యువతకు ఆశాజనకంగా నిలుస్తున్న ఈ పథకాలు రాష్ట్రాభివృద్ధికి దారి తీస్తున్నాయన్నారు. నెలకు 64 లక్షల మందికి 2,720 కోట్ల పింఛన్ పంపిణీ, ఏటా 34వేల కోట్లు, డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,347 ఉద్యోగాలు, దీపం-2 ద్వారా ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు 2684 కోట్ల వ్యయం, మత్స్యకారులకు 259 కోట్ల ఆర్థిక సాయం, రోడ్ల మరమ్మత్తులకు 1200 కోట్లు, అన్నా క్యాంటీన్లు ప్రస్తుతం 203 త్వరలో మరో 61 ప్రారంభం, ధాన్యం కొనుగోలుకు 8.5 లక్షల మంది రైతులకు 13,584 కోట్ల చెల్లింపు, గ్రామీణ పంచాయితీల అభివృద్ధికి 990 కోట్లు పంపిణీ చేసినట్లు, రాష్ట్రానికి 72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, 70వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మా కూటమి ప్రభుత్వం వాగ్దానాలు చేసినట్లుగానే వార్షిక కాల పరిమితిలో అనేక పథకాలు అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంది, శింగనమల నియోజకవర్గానికి మరింత నిధులు, అభివృద్ధి అవకాశాలు తీసుకురావడం మా ముఖ్య లక్ష్యమన్నారు.


భారతీయ జనతా పార్టీ ll ఏళ్ల విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్న దృశ్యాలు




# ఫలించని బీసీ వెల్ఫేర్ డీడీ బదిలీ ప్రయత్నం...!

## ముగిసిన బదిలీల గడువు




**అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల్లో బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి బదిలీ ప్రయత్నం ఫలించలేదు. కొందరి పర్యవేక్షకుల మాత్రం అనుకున్న స్థానాలకు బదిలీ అయ్యారు. ఈనెల తొమ్మిదవ తేదీతో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియ ముగిసింది. ఈ బదిలీల్లో అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి తిరుపతి కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఆస్థానం లేకపోతే మరో రెండు స్థానాలు ప్రకాశం, కాకినాడ జిల్లాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. అయితే తిరుపతిలో పని చేస్తున్న బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి అనంతపురం జిల్లాకు రావాలని ఇష్టపడ్డారు. ఆయన భార్య కూడా వ్యవసాయ శాఖలో ఏవో గా పనిచేస్తున్నారు. అయితే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సత్యసాయి జిల్లాకు రావాలని కోరడంతో ఆయన నిధులైన పరిస్థితులు ఆ జిల్లాకు బదిలీ అయ్యారు. అయితే తిరుపతి జిల్లాకు సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న జిల్లా అధికారిని నిర్మల జ్యోతిని బదిలీ చేశారు. అయితే అయితే డిడి కోరుకున్న స్థానము భర్తీ కావడంతో మరో రెండు లో ఒకటైన వస్తాదని ఆశతో ఎదురు చూశారు. అయితే 9వ తేదీ ముగిసేనాటికి ఎలాంటి బదిలీ జీవో రాలేదు. దీంతో డిడి పెట్టుకున్న ఆశలు నిరాశ అయ్యాయి. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న డీడీ లక్ష్మనాయక్ వస్తారని అప్పటివరకు అంచనాలు ఉన్నప్పటికీ... ఆయన అక్కడే రిటెన్షన్ కోరుకోవడంతో అనంతపురం జిల్లాకు రెగ్యులర్ డిడి రాలేదు. అందువలన ప్రస్తుతము గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు డీడీ (ఎఫ్‌ఎసి) గా కొనసాగుతున్నారు. అదేవిధంగా జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న పర్యవేక్షకులు రవికుమార్ గత నెల పదవీ విరమణ పొందారు. మరొక పర్యవేక్షకులు వెంకటలక్ష్మికి ఐదేళ్లు పూర్తి కావడంతో కంపల్సరి కింద బదిలీ కావాల్సి వచ్చింది. వారి స్థానంలో కడప జిల్లాలో పనిచేస్తున్న పరవేక్షకులు రజియా బేగం, అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న పర్యవేక్షకులు శంకర్ ఇక్కడికి బదిలీ కావడంతో మూడు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించారు. ప్రవేక్షకులు వెంకటలక్ష్మి రాష్ట్ర కార్యాలయంలో రిపోర్ట్ చేసుకున్నారు. ఉరవకొండ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పని చేస్తున్న రామ్మోహన్ కళ్యాణదుర్గం డివిజన్ కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఉరవకొండ, గుత్తి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 21 మంది వార్డెన్ లు కూడా బదిలీ అయ్యారు. అంతేకాకుండా బీసీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులుగా పనిచేస్తున్న నాగరత్నమ్మ కడప జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న పర్యవేక్షకులు ఆంజనేయులు అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. వారిద్దరూ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రాణి శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గాయత్రి అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. వీరిద్దరూ కూడా కొత్త స్థానాల్లో జాయిన్ అయ్యారు. ప్రస్తుతము ఉరవకొండ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్, హిందూపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 25 మంది వార్డెన్లు కూడా బదిలీ అయ్యారు. అంతేకాకుండా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం లో పనిచేస్తున్న పర్యవేక్షకులు రమేష్ బాబు అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న పర్యవేక్షకులు సురేష్ అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఇద్దరు ఎస్టీ హాస్టల్ వార్డెన్ లో కూడా బదిలీ అయ్యారు. ఈ విధంగా బదిలీలు జరిగాయి. ఒక్క బీసీ వెల్ఫేర్ డీడీ తప్ప మిగిలిన ఉద్యోగులు వారు కోరుకున్న స్థానాలకు బదిలీ అయ్యి కొత్త స్థానాల్లో జాయిన్ అయ్యారు.